# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 27 నవంబరు , 2025 | పేజీలు : 06


## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ



**ప్రజాపక్షం/మర్రిగూడ:** ఎఐవైఎఫ్ మర్రిగూడ మండల అధ్యక్షుడు గునగోని సాయి కిరణ్ వివాహం లెంకలపల్లి లోని ఎంఏఆర్ ఫంక్షన్ హాలులో బుధవారం జరిగింది. వివాహనికి సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎంఎల్సీ నెల్లికంటి సత్యం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖర్,మాజీ సర్పంచ్ బుర్ర అంజయ్య,మండల కార్యవర్గ సభ్యులు జక్కల అంజయ్య,చిట్యాల యాదగిరి రెడ్డి,మాజీ సర్పంచ్,బొల్లం యాదయ్య,శివన్న గూడెం గ్రామ శాఖ కల్లెట్ల లింగయ్య, కొట్టాల గ్రామ శాఖ కార్యదర్శి పాల్గొన్నారు.

# పొరపాట్లకు తావివ్వొద్దు

### పారదర్శకంగా పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

### సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్






**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న సూర్యాపేట డివిజన్‌కు సంబంధించిన ఆర్ ఓలు, (స్టేజ్1) ఏఆర్ఓలు, ఎంపిడిఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మొదటి విడతన 8 మండాలలోని 159 గ్రామ పంచాయితీలు, 1442 వార్డులకు 44 నామినేషన్ కేంద్రాల ద్వారా నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ పంచాయితీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూచా తప్పకుండా పాటించాలని, సమయపాలన పాటించాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపిడిఓలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఇట్టి సమావేశమునకు అదనపు కలెక్టర్ కె సీతారామా రావు, డిపిఓ యాదగిరి, డిఆర్‌డిఏ పిడి అప్పారావు హాజరయ్యారు.

### గ్రామపంచాయతీ ఎన్నికలో ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులను నిర్వహించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** గ్రామపంచాయతీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదీత్య భవన్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల లో భాగంగా మొదటి విడత నామినేషన్లు స్వీకరించనున్న నల్లగొండ,చండూరు డివిజన్లకు సంబంధించిన ఆర్‌ఓలు,(స్టేజ్ వన్) ఏఆర్‌ఓలు, ఎంపీడీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొదటి విడతన 14 మండలాలలోని 117 క్లస్టర్లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, గ్రామపంచాయతీ ఎన్నికలను అధికారులందరూ సీరియస్ గా తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పాటించాల్సిన అన్ని నియమాలను తూ.చా తప్పకుండా పాటించాలని, నామినేషన్ల కేంద్రం వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తగినన్ని నామినేషన్ ఫారాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎన్నికల నియమ, నిబంధనలను తప్పకుండా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎంపీ డి వో లు ఎన్నికల ప్రవర్తనా నియామావళిని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జెడ్పిసిఈఓ శ్రీనివాసరావు, డి పి ఓ వెంకయ్య, నల్లగొండ, చండూరు ఆర్‌డిఓలు వై.అశోక్ రెడ్డి, శ్రీదేవి, హాజరయ్యారు.



## రాజేష్ కుటుంబానికి చట్టపరమైన న్యాయం జరగాలి

### మంద కృష్ణమాదిగ

### పోలీసులు, ప్రజాప్రతినిధులు అగ్రవర్ణాలు కావడం వల్లే బాధితుడికి న్యాయం జరగలేదు

**ప్రజాపక్షం/కోదాడ :** రాజేష్ కుంబానికి చట్టపరమైన న్యాయం జరగాలి, అదే సమయంలో చిలుకూరు, కోదాడ రూరల్ పోలీసులపై ఎస్సీకేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల పోటీల చిత్రహింసలతో మృతి చెందిన కోదాడ పట్టణం అంబేధ్కర్ నగర్ కాలనీకి చెంది కర్ల రాజేష్ కుటుంబ సభ్యులను ఆయన బుధవారం పరామర్శించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాజేష్ మృతికి ముమ్మాటికి పోలీలదే పూర్తి భాద్యతవహించాలని, సంబంధిత అధికారులపై ఎస్సీకేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితబిడ్డిను పోలీసులు చిత్ర హింసలు పెట్టిన అధికారి అగ్రవర్ణ, స్థానిక ప్రజాప్రతినిధి అగ్రవర్ణం కావడంతో బాదిత కుటుంబానికి సరైన న్యాయం జరగలేదు, వారి సానుభూతి, దయాదక్షిణ్యాలు, మొసలి కన్నీ మాకు అవసరం లేదని చట్ట పరమైన న్యాయం దిక్కితే చాలన్నారు. మృతుడికి ఏలాంటి నేర చరితలేదని, తన స్నేహితుడి ద్వారా తన అకౌంటుకు వచ్చిన నగదును తిరిగి వారి అకౌంటుకు పంపించాడు. దీంట్లో ఏలాంటి నేరం లేదు. అలాంటి వ్యక్తిపై ఏ4గా కేసు నమోదు చేశారు. ఏ1, ఏ2, ఏ3లను వదలి ఏ4 నిందితుడిపై కస్టడిలో ఉంచుకోవడంలో అర్థం ఏమటని ప్రశ్నించారు. రాష్ట్ర డిజిపిని కలసి రాజేష్ మృతిపై నివేదిక ఇస్తామన్నారు. రిటైర్డె హైకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీరితో పాటు ఎమ్మార్పి రాష్ట్రనాయకులు గోవింద్ నరేష్, జల్లా ఇంచార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లుమాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు, యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, వడ్డేపల్లి కోటేష్, బోడ సునీల్ , రాజన్న ఉన్నారు.

## అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి

### ప్రజలందికీ భారత రాజ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/యాదాద్రి :** భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ హనుమంతరావు భారత రాజాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజలమైన మేము భారత దేశాన్ని సర్వసత్తాక సార్వభౌమ, సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించుటకు, పౌరులందరికీ సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయాన్ని, భావము, భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధనలతో కూడిన స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను, అంతస్తులోనూ, అవకాశంలోనూ సమానత్వాన్ని చేకూర్చుటకు, అందరిలోనూ వ్యక్తి గౌరవమును, దేశ సమగ్రతను, తప్పక తీసుకొచ్చే సౌభ్రాతృత్వాన్ని పెంపొందించుటకు సత్యనిష్ట పూర్వకంగా తీర్మానించుకొని, రాజ్యాంగ పరిషత్ 1949వ సంవత్సరం నవంబర్ 26వ తేదీన ఆమోదింపబడి, చట్టబద్ధం చేసుకుని మాకు మేము సమర్పించుకుంటు, అఖండతను కాపాడేందుకు అంకిత భావంతో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ, ఏఓ జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.

### రాజ్యాంగం పౌరులకు వరం : జిల్లా ఎస్పి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** రాజ్యాంగం అనేది పౌరులకు ఒక వరమని దీనిని మనకు ప్రసాదించడానికి ఎంతో మంది మహానుభావులు కృషి చేశారని జిల్లా ఎస్పి కె నరసింహ తెలిపారు. నవంబర్ 26 రాజ్యాంగం ఆమోదించిన దినోత్సవం పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పి సిబ్బందితో కలిసి రాజ్యాంగ పీఠికను చదివి రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరం రాజ్యాంగం కల్పించిన హక్కులను సక్రమంగా సద్వినియోగం చేసుకొని మహానుభావుల కృషికి గొప్పఘనత తేవాలన్నారు. నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే అది మనకు రాజ్యాంగం ఇచ్చిన వరమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పిలు రవీందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, డిఎస్పిలు రవి, నరసింహచారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.







## అన్నదానం అభినందనీయం

**ప్రజాపక్షం/మునగాల:** మండల కేంద్రంలోని నాగార్జున సాగర్ ఎడమ కాలువపై నిర్మించిన శ్రీ హర హర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో జరుగుతున్న అన్నదానానికి దాతలు ముందుకు అన్నదానం చేయడం అభినందనీయమని ఆలయ కమిటి చైర్మన్ తడకమళ్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన అయ్యప్ప స్వామి గాయకుడు చేవుల భరత్‌సరిత దంపతుల కుమారుడు అకిరానందన్ పుట్టిన రోజు పురస్కరించుకుని స్వాములకు అన్నదానం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. ఆలయ పూజారి రామారావు, చేవుల భరత్, గురుస్వాములు, మాలలు ధరించిన అయ్యప్ప స్వామి మాలదారులు పాల్గొన్నారు.

## వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** పట్టణానికి చెందిన టంటం వెంకటేష్ కుమారుడైన సాంబశివ సాహితీలా వివాహం బుధవారం జిడిఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ వివాహానికి భువనగిరి ఎంపీ సామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. హాజరైన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగళి రెడ్డి, ఫోటోల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఓలే దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్, సురకంటి సత్తిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు గోలి నరేందర్ రెడ్డి, కాసుల ఆంజనేయులు గౌడ్, బద్ధం వాదేవరెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని పెద్ద బజార్‌లో గల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం శ్రీదేవి శ్రీభూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి 33వ వార్షిక కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి తెల్లవారుజాము సుప్రభాత సేవ, అభిషేకం, మామిడి తోరణం, అలంకరణ, బాల భోగం, పల్లకి సేవ ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు పురాణం రాజగోపాలచార్యులు ఆధ్వర్యంలో శ్రీశ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర సామ్మి కల్యాణాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కల్యాణం అనంతరం ఆశీర్వచనం తీర్థ గోష్టి, అన్నప్రసాద వితరణ, పవళింపు సేవతో స్వామివారి కల్యాణ ముగింపు వేడుక కనుల పండువగా జరిగినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కొండూరు రంగయ్య, గోల్ల రంగయ్యలు తెలిపారు.



# ఎన్నికలకు సిపిఐ కార్యకర్తలు సిద్ధం కావాలి



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు పార్టీ కార్యకర్తలను కోరారు. బుధవారం మండలంలోని రంగాపురం గ్రామంలో జరిగిన సిపిఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఐ అభ్యర్థులు అయితే గ్రామాలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చునని, సంపాదన కాకుండా ప్రజల కొరకు పనిచేస్తారని అన్నారు. గ్రామపంచాయితీ సిపిఐ పార్టీ అభ్యర్థిగా కట్టా కళ్యాణిని పోటీ చేయించటానికి సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, పోటు కృష్ణ బాబు, పోటు చింటూ, సిపిఐ గ్రామ కార్యదర్శి తిరగమళ్ళ కిరణ్, సిల్వ, అనిల్, పగడాల శ్రీను, శౌరి, రాజశేఖర్, బూర సతీష్, యల్లయ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల కేంద్రంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం మండల న్యాయసేవా అధికార సంస్థ రామన్నపేట ఆధ్వర్యంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సృజన సమక్షంలో లీగల్ టీం సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అఘాయిత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యమన్నారు. విద్యాహక్కు చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు వంటి వాటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా లీగల్ సర్వీసెస్ దృష్టికి తీసుకొచ్చి, సమస్యలు పరిష్కారం పొందాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి నుండి నామినేషన్ల పత్రాల స్వీకరణ

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ 27 నుండి 29వ వరకు గురువారం నుండి మూడు రోజులు స్వీకరించబడతాయని, సర్పంచ్ నామినేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. తుర్కపల్లి మండల పరిధిలో సర్పంచ్, వార్డు సభ్యుల, నామినేషన్ల స్వీకరణను సులభతరం చేయడానికి మొత్తం ఎనిమిది క్లస్టర్ నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి గ్రామ పంచాయతీకి సమీపంలోనే క్లస్టర్ వారీగా నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా అభ్యర్థులు, గ్రామ ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకున్నట్టు ఆమె వెల్లడించారు. క్లస్టర్ వారీగా నామినేషన్ కేంద్రాల వివరాలు తెలుపుతూ క్లస్టర్ 1లో వీరారెడ్డిపల్లి గ్రామం, గంధమల్ల, ఇంద్రానగర్, కోనాపూర్, క్లస్టర్ 2లో గొల్లగూడెం, పల్లెపహాడ్, రామోజీ నాయక్ తండా, మోతిరం తండా, క్లస్టర్ 3లో మల్కాపురం, బిల్యా తండా, బద్దూతండా, క్లస్టర్ 4లో వాసాలమర్రి, తిరుమలపురం, కొండాపురం, గోపాలపురం, క్లస్టర్ 5లో దత్తయిపల్లి, ఇబ్రహీంపూర్, గురజాని కుంట తండా, వేల్పుపల్లి, వెంకటాపురం, క్లస్టర్ 6లో రుస్తాపూర్,పెద్దతండా, బబ్లునాయక్ తండా, చౌక్లతండా, క్లస్టర్7లో తుర్కపల్లి, ములకలపల్లి, రాంపూర్ తండా, జేతీరాం తండా, దయ్యంబండ క్లస్టర్ 8లో మాదాపూర్, చిన్నలక్ష్మాపూర్, నాగాయపల్లి, ధర్మారం గ్రామాలు ఉన్నట్టు ఆమె తెలిపారు.

# మిర్యాలగూడలో బిసిల భారీ ర్యాలీ



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణచివేస్తూ ఇచ్చిన మాట తప్పడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఇచ్చిన పిలుపుమేరకు మిర్యాలగూడలో బీసీ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్‌లు మాట్లాడుతూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతనే ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పిన ప్రభు త్వం సిగ్గు లేకుండా బీసీలను అణచివేస్తూ ఉన్న రిజర్వేషన్లను కుదించి ఎన్నికలకు వెళ్లడాన్ని బీసీలు, బీసీ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. బీసీల అణచివేత కుట్రలో భాగంగానే 22శాతం న్న బీసీలను రిజర్వేషన్లను 17శాతంకు కుదించి ఎన్నికలకు వెళ్లడం వల్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2,486 మంది బీసీ సర్పంచ్‌లు పదవులు కోల్పోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో జక్కా నాగేశ్వర్‌రావు, కుర్రపీడిత సురేష్, ఉపేందర్, వెంకటేష్, వినోద్, మణి, సతీష్ పాల్గొన్నారు.

## ఏజెన్సీల బిల్లులు ఇప్పించండి సారూ..

**ప్రజాపక్షం/మోతె :** మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందిన ఉప్పుల పుష్పమ్మ ఏజెన్సీ బిల్లులు ఇప్పించండి సారూ అంటూ తన గోడును విలేకరులతో వాపోతూ తెలిపింది. సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 80 మంది విద్యార్థిని విద్యార్థులకు భోజనం చేస్తున్నామని తెలిపారు. ఆరు నెలలు గడుస్తున్నప్పటికి ఒక్క బిల్లు సైతం ఇవ్వలేదని పెట్టిన పెట్టుబడి ఇవ్వలేదని అప్పులు చేసి ఏజెన్సీలు నిర్వహించడంతో ఏకంగా 6 నెలలు గడిచిందని మా బాధ ఎవ్వరికి చెప్పాలో అర్థం కావడంలేదన్నారు. ఒక్కొక్క గుడ్డు రూ.7 పడుతుందన్నారు. మాకు ప్రభుత్వం ఇచ్చే రేటు కేవలం రూ.5 మాత్రమేనని మేము రెండు రూపాయలు అదనంగా పెట్టవల్సి వస్తుందన్నారు. గుడ్లకు రేటు పెంచినప్పటికి ప్రభుత్వం పెరిగిన రేట్ల ప్రకారం డబ్బులు ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు స్పందించి ఆగిపోయిన బిల్లులు మంజూరు చేయాలని కోరారు.

## సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు, అభిషేకం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సుబ్రహ్మణ్య షష్టిని పురస్కరించుకొని భువనగిరిలోని శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి విశేష పూజలు, అభిషేకము పంచామృతములు, 108 అష్టోత్తర కలశముల ఆవుపాలతో అభిషేకం నిర్వహించారు. అలాగే స్వామి వారికి అలంకరణ, అర్చన శ్రీవారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవముగా దేవాలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ కరములచే చేయబడింది. ఈ కార్యక్రమంలో అన్నదాతలు, దాతలుగా జడల మల్లికార్జున దంపతులు, ఉప్పల రమేష్ దంపతులు, చెప్పను బోగ్ దాతగా సంగమేశ్వర రావు దంపతులు, ట్రెజరర్ శ్యామ్ గటాని దంపతులు, మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, మాజీ అధ్యక్షులు పసుపునూరి నాగభూషణం, ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్‌లు బుధవారం సుమారుగా 300 మంది అయ్యప్ప స్వాములకు, సివిల్ స్వాములకు 400 మందికి అన్నప్రసాద వితరణ చేశారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ క్రీడలకు అజయ్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన (NIS COACH) దండ్ల అజయ్, రాష్ట్రస్థాయి సాఫ్ట్బాల్ క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 11న నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 12వ సీనియర్ సాఫ్ట్బాల్ జిల్లా స్థాయి పోటిల్లో దండ్ల అజయ్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. 2025/26 తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ నవంబర్ 28 నుండి నవంబర్ 30, 2025 వరకు ఆదిలాబాద్ జిల్లాలోని టిటిడబ్ల్యూయుఆర్‌జెసి (బి)లో పాల్గొంటునట్టు సాఫ్ట్బాల్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోచ్ వీరేశం, అజయ్ తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## గౌతమి హైస్కూల్లో అలరించిన మాక్ ఎలక్షన్



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పోచంపల్లి పట్టణంలోని గౌతమి హై స్కూల్లో జరిగిన మాక్ ఎలక్షన్ కార్యక్రమం అందరిని అలరించింది. ఎలక్షన్ల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం పాఠశాల విద్యార్థులచే ఈ మాక్ ఎలక్షన్ నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ రావుల జంగయ్య తెలిపారు. ఈ ఎలక్షన్‌లో 15 మంది విద్యార్థి అభ్యర్థులు పాల్గొన్నారు. ఇందులో 9వ తరగతి సిరిమల్లె గీతిక అత్యధిక ఓట్లతో విజయం సాధించనట్లు చెప్పారు. గెలుపొందిన విద్యార్థి అభ్యర్థులను ఆయన అభినందించారు.



## మంత్రిని కలిసిన రిటైర్డ్ ఉద్యోగులు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ నూతన కమిటీ బుధవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డు సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసు కెళ్లి పరిష్కరించాలని కోరారు.మంత్రిని కలిసిన వారిలో రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్య క్షుడు గానుతుల వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా శ్రీశైలం, కోశాధికారి సిహెచ్ యాదగిరి, అసోసి యేట్ అధ్యక్షుడు బి. మోహన్ రావు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, యుగంధర్ రెడ్డి, ఎం.కృష్ణయ్య, ప్రచార కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాల యంలో బుధవారం అయ్యప్ప దీక్షాపరులకు మండల కేంద్రానికి చెందిన ఆలంపల్లి విజయ ధనయ్య దంప తులు, చింతకాయల విజయలక్ష్మీ నారాయణరావు దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. అయ్యప్ప గురుస్వామి చిట్టేడి ప్రభాకర్‌రెడ్డి ఆ పుణ్య దంపతులను ఆశీర్వదించి, సన్మానించారు. ఈకార్యక్రమంలో అయ్యప్పస్వాములు పిల్లి సత్యనారాయణ, జబ్బు యాదయ్య, భూతరాజు సత్తయ్య, లక్ష్మయ్య మేస్త్రీ తది తరులు పాల్గొన్నారు.

## 'రెయిన్‌బో'లో మాక్ అసెంబ్లీ

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; భారత రాజ్యాంగ దినో త్సవం సందర్భంగా మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులు మాక్ అసెంబ్లీ నిర్వహించారు. స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులుగా విద్యార్థులు పాత్రలు వహించి నిరుద్యోగిత, వ్యవసాయం, ఐటి, ఏఐ టెక్నాలజీ, ఆర్థిక వ్యవస్థపై చర్చించారు. ఈసంద ర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ, రాజకీయ లక్షణాలను పెంపొందించడంతో పాటు ప్రజాస్వా మ్యంపై అవగాహన కల్పించేందుకు ఈ మాక్ అసెంబ్లీని నిర్వహించామని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠ శాల కరస్పాండెంట్ ఆనంద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఫర్హీన్ సుల్తానా, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదం డ్రులు తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి అన్నం పెట్టే రైతు ఆకలితో ఉండొద్దు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : దేశానికి అన్నం పెట్టే రైతు ఆకలితో ఉండొద్దనే ఉద్దేశ్యంతో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో వ్యవ సాయ మార్కెట్‌లో రైతుల ఆకలి తీర్చేందుకు రూ. 5 కు అన్నపూర్ణ భోజన పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో రైతుల ఆకలి తీర్చేందుకు రూ.5ల మధ్యాహ్న భోజన పథకాన్ని మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎండి ఫసియోద్దిన్‌తో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. మార్కెట్‌లో అధికంగా ధాన్యం వచ్చినప్పుడు తాము మార్కెట్‌లో పర్యటించగా రైతులు ఆకలితో ఉన్నట్లు గుర్తించామ న్నారు. ఇట్టి విషయాన్ని తాను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలుపగా హరే రామ హరే కృష్ణ సంస్థతో మాట్లాడి ఈ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌ని 33 ఎకరాల విశాలమైన ప్రాంగణంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏర్పాటు చేయగా నాటి నుంచి రైతులకు విశేషమైన సేవలు అందిస్తుందన్నారు. సూర్యాపేట వ్యవసాయ మార్కె ట్‌లో ఇప్పటికే రూ.3కోట్ల 75 లక్షలతో సీసీ కెమె



రాలు, గాల్వాన్‌షెడ్‌తోపాటు ఇతర అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టామన్నారు. త్వరలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో రూ.37లక్షల వ్యయంతో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. మార్కెట్‌లో రైతుల శ్రేయస్సు కోసం నిత్యం పనిచేస్తున్న ట్రేడర్స్, కమీషన్‌దారులు, వ్యాపారులు, అధికారులు, మార్కెట్ సిబ్బంది, హమాలీలు స్వీప ర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ సహాయ కార్యదర్శి మేకల వెంకట్‌రెడ్డి, యూడిసి ఖాసీం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ, ఉప్పల సత్యనారాయణ పాల్గొన్నారు.

# నామినేషన్లు వేసేందుకు గ్రామాల ఎంపిక



ప్రజాపక్షం/మునుగోడు: మండలంలోని 28 గ్రామ పంచాయతీల పోటీ చేసే సర్పంచ్ వార్డు మెంబర్ల నామినేషన్ వేసేందుకు ఈరోజు నుండి 29 వరకు నామినేషన్లు వేసేందుకు ఎలక్షన్ అధికారులు వివిధ గ్రామాలను ఎంపిక చేశారు.గూడపూర్,కొరటి కల్,దుబ్బ ,కల్వలపల్లి, ఈ నాలుగు గ్రామాలు కొరటి కల్ గ్రామంలో ఊకోండి,రత్తిపల్లి, సింగారం, ఈ మూడు గ్రామాలకు ఊకోండి గ్రామంలో చీకటి మామిడి వెలగలగూడెం,చోల్లేడు,ఈ మూడు గ్రామా లకు చీకటి మామిడి గ్రామంలో పులిపలుపుల,జమ స్తాన్ పల్లి,గంగోరిగూడెం ,బీరెల్లి గూడెం,కాశవారి గూడెం,ఈ ఐదు గ్రామాలకు పులిపలుపుల గ్రామంలో పలివెల,కచలాపురం,ఇప్పర్తి,కిష్టాపురం, ఈ నాలుగు గ్రామాలకు పలివెల గ్రామంలో మును గోడు,జక్కులవారిగూడెం, రావి గూడెం,సోలి పురం,గుండ్లారి గూడెం, ఈ ఐదు గ్రామాలకు మునుగోడు గ్రామంలో కొంపెల్లి,కల్వకుంట్ల,చలి మెడ,కోతులారం,ఈ నాలుగు గ్రామాలకు కొంపె ల్లిలో గ్రామాలలో నామినేషన్లను వేసేందుకు అన్ని ఏర్పాట్లను చేశామని ప్రత్యేక అధికారులను నియ మించామని మండల ఎన్నికల అధికారులు తెలి పారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల నిర్వహించేందుకు అవగా హన కల్పించారు.

# భారత రాజ్యాంగం అత్యున్నతమైనది

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : ప్రపంచ దేశాలలోని అన్ని రాజ్యాంగాలలో కెల్లా భారత రాజ్యాంగం సుదీర్ఘమైనదని, అత్యు న్నతమైనదని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనాలు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ కోర్టు ప్రాంగ ణంలో భారత రా జ్యాంగ (న్యాయ) దినో త్సవం సందర్భంగా జరిగిన న్యాయవి జ్ఞాన సదస్సులో వారు కక్షిదారులను ఉద్దే శించి మాట్లాడారు. భారత రాజ్యాంగం 1949 నవం బర్ 26వ తేదీన ఆమోదించబడిన సందర్భంగా ఈ రోజును న్యాయ దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపు కుంటున్నారన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ చట్టానికి లోబడి శాంతియుతంగా సామర స్యపూర్వకంగా తమ జీవనాన్ని కొనసాగించాలని న్యాయమూర్తులు సూచించారు. ఈ కార్యక్రమంలో



న్యాయవాదులు చనగాని యాదగిరి, కాల్వ శ్రీనివాస రావు, షేక్ సైదాహుస్సేన్, భూక్య నాగేశ్వరరావు, కీతా వెంకటేశ్వర్లు, బానోతు శంకర్ నాయక్, జక్కుల వీరయ్య, మీసాల అంజయ్య, నాగరాజు నాయక్, బుడిగ నరేష్, నారాయణరెడ్డి, జూనియర్, సీనియర్ న్యాయవాదులు, న్యాయసేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా శ్రీనివాస్

ప్రజాపక్షం/మోతె : సిఐటియు జిల్లా కమిటి సభ్యు లుగా తనను ఎంపిక చేసినట్లు దోసపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన ఐదు సంవత్స రాల నుండి సిఐటియులో మండల కార్యదర్శిగా క్రియాశీలకంగా పనిచేసినట్లు వివరించారు. మండ లంలోని కార్మిక సంఘం బలోపేతం చేస్తూ కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేయడం జరుగుతుం దని తెలిపారు. హమాలీ కార్మికులకు అండగా, పెయింటింగ్ వర్కర్లను ఐక్యం చేస్తూ కూలీ రేట్ల విషయంలో, మధ్యాహ్నం భోజన ఏజెన్సీల సమ స్యలు, భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం అలు పెరుగని పోరాటం చేస్తూ మండలంలో సుమారు 350 మంది కార్మికులను కూడగట్టి ప్రజాఉద్యమా లలో భాగస్వామ్యం చేయడం జరిగిందని తెలిపారు.



## ఎఎస్‌పి మౌనికకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; దేవరకొండ సబ్ డివిజన్ ఏఎస్పీగా విధులు నిర్వహించిన ఐపిఎస్ మౌనిక బదిలీ పై ప్రమోషన్‌తో ఆది లాబాద్ అడిషనల్ ఎస్పీగా వెళుతున్న సందర్భంలో పోలీసు సిబ్బం ది మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆత్మీయ వీడ్కోలును ఘనంగా నిర్వహించారు. నూతనంగా దేవరకొండ డిఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రావుకు పోలీసు సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సమావేశానికి డిండి సిఐ బీసన్న సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ సమావేశంలో నల్గొండ అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు జవాబుదారిగా పనిచేసినప్పుడే పోలీసు శాఖకు మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. దేవరకొండ డిఎస్పీ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఒక ఐపిఎస్ అధికారికి ఏ విధంగా విధి నిర్వహణలో సహకరించారో తనకు కూడా అలాగే సహకరించి శాంతి భద్రతలు కాపాడుదామని అన్నారు. ఈకార్యక్ర మంలో సిఐలు బీసన్న, వెంకట్‌రెడ్డి, రాజు, ఎస్ఐలు అజ్మీర రమేష్, రామూర్తి, నర్సింహా, ఝాన్సీ, సౌలకమ్మ, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టే బుల్స్, కానిస్టేబుల్స్, మహిళా పోలీస్ సిబ్బంది, హోంగార్డులు తది తరులు పాల్గొన్నారు.

## ధాన్యం నిల్వతో లాభాలు పొందొచ్చు



ప్రజాపక్షం/గరిడేపల్లి : రైతులు తమ పంటలను గిడ్డంగుల్లో శాస్త్రీయ పద్ధతుల్లో నిల్వచేస్తే గణనీయమైన లాభాలు పొందవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య పరిరక్షణ సంస్థ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఏ మరియాదాస్ తెలిపారు. బుధవారం గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో డబ్లు.డి.ఆర్.ఏ (వేర్ హౌజ్ డెవలప్‌మెంట్ రెగ్యులేటర్ యాక్ట్), ఎన్.డబ్లు.ఆర్ (నెగోషియబుల్ వేర్ హౌస్ రిసిప్ట్) పై రైతులు, వ్యాపారులు, పప్పు మిల్ యజమానులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డబ్లుఆర్ అంటే ఏమిటి, దాని ద్వారా రైతులు ఎలా లబ్ధిపొందవచ్చు అనే విషయాలను తెలిపారు. పొలంలో ఎలుకల యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించారు. రైతులు ధాన్యం నిల్వలో తగు జాగ్రత్తలు తీసుకున్నట్లయితే ఆహార ధాన్యాలను కాపాడుకోవచ్చునని లేకుంటే 10 నుండి 30 శాతం ధాన్యం చీడపురుగులు, ఎలుకల వల్ల నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు ఏ కిరణ్, పి అక్షితసాయి, ఎన్ సుగంధి, వివిధ గ్రామాలకు చెందిన 50 మంది రైతులు పాల్గొన్నారు.

## సెయింట్‌జాన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బాలల దినోత్సవం సందర్భంగా జేవీవీ ఆధ్వర్యంలో నెహ్రూ ఆలోచన విధానం శాస్త్రీయ దృక్పదం అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు బుధవారం నిర్వహిం చగా పట్టణంలోని చైతన్యనగర్‌లోగల సెయింట్‌జాన్స్ హైస్కూల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. పోటీల్లో పాఠశాల విద్యార్థులు 50మంది పాల్గొ నగా ఎస్.మహీధర్ రెండవ స్థానంలో నిలిచి సర్టిఫికెట్ రూ.3వేల నగదు, ఎం.అభిలాష్‌రెడ్డి మూడవ స్థానంలో నిలిచి సర్టిఫికెట్ రూ.500 నగదు సాధించారని తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థు లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని ఖప్రా యపల్లి గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రుడు చింతల సత్య నారాయణ మృతి చెందగా వారి కుటుం బానికి 1990/91 పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ పూర్వ విద్యార్థులు తోటి స్నేహితు నికి అండగా రూ.51,000, 25 కేజీల బియ్యం అంద జేశారు. ఈ కార్యక్రమంలో క్లాస్ బీసు భాషా గౌడ్, బద్దం సత్తి రెడ్డి, వేల్పుల కోమిరెల్లి, గడ్డమీది శ్రీను, మొరిగాల రాజయ్య, పోచం రాజు, దోర్నాల మచ్చ గిరి పాల్గొన్నారు.

## ఔషధ బ్యాంకుకు రూ.50వేల మందులు



**ప్రజాపక్షం/ కోదాడ :** కోదాడ ప్రాంతీయ వైద్యశా లలో పశువుల సంరక్షణ కోసం దాతల సహకారంతో కోదాడ అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ పి.పెంటయ్య ఔషధ బ్యాంకును ఏర్పాటు చేశారు. అదే బ్యాంకు నిర్వహణ కోసం తనకు సహాయ, సహకారాలు అందించిన డా॥ బోడ గాయిత్రి జ్ఞాపకార్థం బుధవారం 50వేల విలువ గల మందులు జిల్లా పశువైద్య, సంవర్ధక అధికారి డా॥ డి.శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ దాత లకు ఆదర్శంగా నిలిచిన పెంటయ్య దాతృత్వం అభి నందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల వైద్యులు సిరిపురపు సురేందర్, సిబ్బంది రాజు, చంద్రకళ, అఖిల్, హరి పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు

**ప్రజాపక్షం/మునగాల:** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున గాల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా భరోసాలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిం దని రాజకీయ నాయకులు, ఓటర్లు, పార్టీల అభ్య ర్థులు శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించ వద్దని అన్నారు. వాట్సప్‌లో తప్పుడు ప్రచారాలు పోస్టు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ఎన్నికల్లో కేసుల్లో ఉన్న నేరస్తులను ముందస్తుగా బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ సిబ్బంది జమీందార్ చంద్రశేఖర్, కానిస్టేబుల్లు ఎస్‌కె మునీర్, ఎన్.రవి, హోంగార్డు నర్సిరెడ్డి పాల్గొన్నారు.



# వైద్య విద్యార్థికి ఎన్నారైల ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రానికి చెందిన ఈదగిరి ఇటీవల ప్రభుత్వము వెలువడించిన నీట్ ఫలితాలలో ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ కళాశా లలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ విద్యార్థి తండ్రి నరసింహ ఇటీవలే కాలం చేయగా తల్లి నరసమ్మ మర్రిగూడ మేజర్ గ్రామ పంచాయితీలో పారిశుద్ధ కార్మికురా లుగా పనిచేస్తుంది. సరస్వతి కటాక్షం ఉన్న ఆ విద్యా ర్థికి పేదరికము ఆర్థిక ఇబ్బందులు పెను భారంగా మారాయి. ఈ విషయాన్ని ఉస్మానియా యూనివ ర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సామాజిక ఉద్యమకారులు డాక్టర్ మంచాల లింగస్వామి దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి ప్రముఖ ఎన్నారైలు రాందాస్ మంతెన, కదారి రాజశేఖర్ లకు విద్యార్థి గిరి కష్టా లను వివరించగా వాళ్లు చల్లించి పోయారు. విద్యా ర్థికి ఆర్థికంగా అండగా ఉంటామని ముందుకు వచ్చి రూపాయలు 50, వేలు డాక్టర్ మంచాల లింగ స్వామి జర్నలిస్టు ప్రకాష్ ద్వారా ఆర్థిక సహాయం చేశారు. అనంతరము విద్యార్థి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సామాజిక కార్యకర్తలు ఎన్నారైలు రాందాస్ మంతెన, కదారి రాజశేఖర్, ఓయూ అసి స్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మంచాల లింగస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల కోసం రాజ్యాధికార పార్టీ అండ




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజల కోసం తెలం గాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని తెలం గాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో రోడ్ల దుస్థితిని నిరసిస్తూ సూర్యాపేట కోర్టు చౌరస్తా నుండి కుడకుడ రోడ్డు వరకు పాద యాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారిన రహ దారులకు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు ప్రజల గురించి పట్టించుకోలేదని విమర్శించారు. రెండుసార్లు మంత్రి ఇప్పుడు ఎమ్మె ల్యేగా ఉన్న జగదీశ్వర్ రెడ్డి ఎప్పుడు కూడా రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్స రాలు అవుతున్నా సూర్యాపేట రోడ్ల పరిస్థితి అధ్వా న్నంగా తయారైందన్నారు. ప్రజలు గుంతలలో పడి కాళ్లు, చేతులు విరిగి ఇంటికే పరిమితమైన సంద ర్భాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా ప్రభుత్వం రోడ్ల పరిస్థితిని పట్టించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రోడ్ల సమ స్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, ఉప్పల మల్లయ్య, బొల్లె సైదులు, ఆవుల అంజయ్య, మధు, పల్స నగేష్, రమేష్ యాదవ్ తది తరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాలపై పోలీస్ నిఘా తప్పనిసరి



**ప్రజాపక్షం/నూతనకల్ :** ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూర్యా పేట డిఎస్‌పి ప్రసన్నకుమార్ కోరారు. బుధవారం మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మిర్యాల, చిల్పకుంట్ల గ్రామాలతోపాటు నూతనకల్, తాళ్లసిం గారం గ్రామాలలోని పోలింగ్ బూతులను పరిశీ లించి గ్రామాలలోని పరిస్థితులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి పాటించాలని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి పట్ల పౌరుల బాధ్యతపట్ల అవ గాహన కల్పించారు. ఎన్నికలవేళ అల్లరి సృష్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాలపైన పోలీస్ నిఘా తప్పనిసరిగా ఉంటుం దని ప్రజల భద్రత, రక్షణకు పోలీస్ శాఖ అనుక్షణం కృషి చేస్తుందని, ఎలాంటి సమస్యలు ఉన్నా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. స్థానిక ఎస్ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కైలాష్‌నేతను డిసిసిగా మంత్రి వ్యతిరేకించడం సరికాదు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సామాజిక న్యాయం పాటిస్తూ కాంగ్రెస్ అధిష్టానం విద్యావంతుడు, యువ నాయకుడైన బీసీ బిడ్డ పున్నా కైలాష్‌నేతను నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియ మిస్తూ అతన్ని వ్యతిరేకిస్తూ కైలాష్‌ను తొలగించా లని సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేఖ రాయడం సరికాదని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ బుధవారం అన్నారు. ఎప్పుడో మూడు సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనను దృష్టిలో ఉంచుకోని ఈ విధంగా చేయడంలో ఆంతర్యమేంటని అన్నారు. బీసీలు డీసీసీ అధ్యక్షుడిగా పనికిరారా అని ఆయన ప్రశ్నించాడు. ఇనిన సంవత్సరాలు ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా బీసీలు ఆద రించడం వల్లనే కోమటిరెడ్డి ఉన్నత పదవులు పొందారని, ఒక బీసీ బిడ్డ డీసీసీ అధ్యక్షుడిగా అయితే ఓర్వలేక పోవడం సరికాదన్నారు.

## ఎటిఓగా కడారు ప్రేమ్‌చంద్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ సహాయ కోశాధికారిగా (ఏటీవో)గా కడారి ప్రేమ్‌చంద్ బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్1 పోటీ పరీక్షల్లో 305 ర్యాంకు సాధించిన ఆయన సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పట్టణానికి చెందిన ఆయన హుజూర్‌నగర్ ట్రాన్స్‌కో డివిజన్ ట్రాన్స్‌కో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పని చేస్తున్న ఏటీవోగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ పోటీ పరీక్షలో పాల్గొంటున్న తాను యుపీఎస్సీ పోటీ పరీక్షలో పాల్గొని ఐఏఎస్ సాధించాలన్న లక్ష్యంతో ఉన్నానని తెలిపారు. పెన్షనర్స్ మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు ఎస్టీవో ప్రమీల, సీనియర్ అసిస్టెంట్ మెహరున్నీసా బేగం బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నాగేశ్వర్‌రావుకు జాతీయ అవార్డు అభినందనీయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ వాసి ఫోటో జర్నలిస్టు పుట్ల నాగేశ్వర్‌రా వుకు జాతీయ స్థాయిలో అవార్డు అరుదైన గౌరవమని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో రఘువీర్‌రెడ్డి స్వగృహంలో పుట్ల నాగేశ్వర్‌రావును శాలువా, పూలదండా, మెమొంటోలతో సన్మానించారు. జర్నలిస్టు రంగంలో ఆయన చేసిన కృషికి తగిన గుర్తింపు లభించినట్లయిందని, ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి తగిన నగదు రివార్డు కోసం సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. అవార్డుతో నాగేశ్వర్‌రావుకు మరింత బాధ్యత పెరి గిందని, భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో పనిచేసి మరెన్నో అవా ర్డులు పొందాలన్నారు.

## ధ్వజస్థంభం పునః ప్రతిష్ఠ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని శ్రీసీతా రామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాల యంలో బుధవారం రోజున అయ్యప్ప స్వామి దేవాల యంలో ధ్వజస్థంభను పునః ప్రతిష్ఠ చేశారు. వేద పండి తులు పాలకుర్తి దేవిప్రసాద్ శర్మ, కిరణ్‌కుమార్ శర్మల ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజ స్థంభను పునః ప్రతిష్ఠ చేశారు. ఈకార్యక్ర మంలో ఆలయ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, నీల లక్ష్మ య్య, బుచ్చి రెడ్డి, నీల విజయ్, అయ్యప్ప గురుస్వామి చిట్టేడి ప్రభాకర్‌రెడ్డి, పురో హితులు పాల గణపతి శర్మ, దేరం జయప్రకాష్‌శర్మ, ధృతిక్ శర్మ, అయ్యప్పస్వాములు వేమన్‌రెడ్డి, బూడిద శ్రీనివాస్, ఊరే నరేష్, పిల్లి సత్యం, బోడ అంజి, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం



**ప్రజాపక్షం/నూతనకల్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజ మని ఎస్ఐ నాగరాజు అన్నారు. నూతనకల్ పోలీస్ స్టేషన్‌లో కాని స్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ చిలుకూరుకు బదిలీ అయిన టి జయరాములను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ అరవింద్, సిబ్బంది శ్రీను నాయక్, లక్ష్మి నారాయణ, సాయికు మార్, నవీన్ రెడ్డి, పవన్, మల్సూర్ పాల్గొన్నారు.

## విబిఎన్ ఫౌండేషన్ పేదలకు అండ

**ప్రజాపక్షం/నందికొండ:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో విబిఎన్ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుంది.దాసరి నివన్ ఆధ్వ ర్యంలో నడుస్తున్న విబిఎన్ ఫౌండేషన్ కష్ట కాలంలో ఉన్న పేదవా రికి దశాబ్ద కాలంగా తన చేయూతను అందిస్తుంది.నందికొండ మున్సిపాలిటీ పైలాన్ కాలనీకి చెందిన రాములు బుధవారం మర ణించడంతో వారి ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగోలేదన్న విషయాన్ని తెలుసుకున్న విబిఎన్ ఫౌండేషన్ డైరెక్టర్ దాసరి నివన్ తక్షణమే ఐదువేల రూపాయలను స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓబిసి అధ్యక్షులు జంగయ్య ద్వారా మృతుని భార్యకు అందిం చారు. విబిఎన్ ఫౌండేషన్ వాలంటీర్ సైదేందర్ రావు పాల్గొన్నారు.



# ఘనంగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/మునగాల:** దేశ ప్రజలందరికి న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వాలను తెలియజేస్తూ నవంబర్ 26న రూపొందించిన భారత రాజ్యాంగం ఆమోదించిన రోజు అని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు కొత్తపల్లి అంజయ్యమాదిగ, పాతకొట్ల నాగరాజు లు అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లంజపల్లి శ్రీనుమాదిగ, కత్తి శ్రీను, ఎల్. శ్రీను, కొత్తపల్లి నర్సయ్య, గోపి, వెంకట్, వీరబాబు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** భారత రాజ్యాంగం భారత ప్రజల జీవన గ్రంథమని భారత రాజ్యాంగ రక్షణకు అందరం సమిష్టిగా పూనుకోవాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు నారబోయిన కిరణ్ ముదిరాజ్, జనసమితి పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి, నాయకులు వేణురాజ్, విష్ణు, ప్రవీణ్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం /భువనగిరిరూరల్:** భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని భువనగిరిలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్, టూ, త్రీ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.రమేష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




**ప్రజాపక్షం/ రామన్నపేట:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాహత్ ఖానం మాట్లాడుతూ అందరు రాజ్యాంగం కల్పించిన ఈ అవకాశాలు ఉపయోగించుకోని మీ గమ్యాలు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వర్‌రావు, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ చినబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎం.అనిత, టి.శ్రీనివాసులు, కిషన్, నీలిమా, రాచమల్ల శ్రీను, రవీంద్రరావు పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని రాంపూర్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో బుధవారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఉపన్యాసాలు, రాజ్యాంగానికి సంబంధించిన చిత్రలేఖనం, రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ వినోదారాణి, మహేష్, భవాని, అరవింద్, రోజా రమణి, సునీత, చంద్ర రెడ్డి, కార్తీక్, నవీన్,మధు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం రాజ్యాంగ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** స్వేచ్ఛ జీవనానికి భారత రాజ్యాంగం దిక్సూచి లాంటిదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు. బుధవారం భారతరత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పలువురు దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ కులాల సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు బొప్పని నగేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎన్ ఎస్ఎస్ యూనిట్స్, పొలిటికల్ సైన్స్ ప్రభుత్వ పాలనా శాస్త్రం,ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులు,కళాశాల సిబ్బంది రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మునిస్వామి,చరిత్ర శాఖాధిపతి డాక్టర్ బట్టు కిరీటం,తెలుగు శాఖ అధిపతి డాక్టర్ వెల్దండి శ్రీధర్, పొలిటికల్ సైన్స్ శాఖ అధిపతి డాక్టర్ మల్లేశం,కెమిస్ట్రీ ఉపన్యాసకులు డాక్టర్ బొజ్జ అనిల్, అబ్రహం పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం అని ప్రతి పౌరుడు దాని స్ఫూర్తిని కాపాడే బాధ్యత వహించాలని అడిషనల్ యస్పి రమేష్ సూచించారు.బుధవారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో రాజ్యాంగం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాసులు,ఆర్ఐ లు సంతోష్,శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.





**ప్రజాపక్షం/మునుగోడు:** గొప్ప దార్శనికుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పెరుమాళ్ళ ప్రమోద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గోలి రామదాసు, రెడ్డిమల్ల యాదగిరి, పెరుమాల్ల ప్రతాప్,బొల్లు సైదులు, నీరుడు సైదులు,బసనగర ముత్యాలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** డిండి మండల కేంద్రంలోని స్థానిక డిఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ 1 అండ్ 2 ఆధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ పీఠికను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అని దాని ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఆంజనేయులు, కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పురపాలక సంఘం కార్యాలయం ఎదుట బుధవారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురష్కరించుకొని మునిసిపల్ కమిషనర్ సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, మేనేజర్ అర్చన, మునిసిపల్ అధికారులు రాకేష్, సక్రు, సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు పాల్గొన్నారు.



**ఎస్‌సి మోర్చా ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం**



**ప్రజాపక్షం/నల్లగొండ(నకిరేకల్):** ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగం గా పేరుపొందిన భారత రాజ్యాంగం యొక్క విలువలను ముందు తరాలకు అందించవలసిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.బుధవారం నకిరేకల్ మండలం తాటికల్ ఉన్నత పాఠశాలలో జరిగిన భారత రాజ్యాంగ దినోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. క్విజ్ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న,మోసంగి హరీష్ చంద్ర,డాక్టర్ సాగర్ల సత్తయ్య,నర్రా వెంకటరెడ్డి,నూకల జానయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** భారతదేశంలో రాజ్యాంగాన్ని రచించి,సృష్టించి,పేద బడుగు వర్గాలకు హక్కులను పొందుపరిచి ప్రతి పౌరుడు కూడా జీవించే విధానాన్ని క్షుణ్ణంగా పొందుపరిచిన మహానుభావుడు బిఆర్ అంబేద్కర్ అని నాగార్జున కళాశాల వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ పుల్లారావు అన్నారు. కాలేజ్ వాకర్స్ పక్షాన రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి వెంకన్న,యూసఫ్,అలీ,బాబా,మిర్యాల యాదగిరి, గిరిజ,డాక్టర్ సుబ్బారావులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ముందుకు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని రెడ్డికాలనీలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి పార్టీ పటిష్టతను, కేసీఆర్ పదేండ్ల అభివృద్ధి మార్క్‌ను నిరూపించాలన్నారు. కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, మట్టపల్లి సైదయ్యయాదవ్, చౌగాని భిక్షంగౌడ్, ఒగ్గు జానయ్య, భోగవెల్లి వెంకటరమణచౌదరి, పాశం నరసింహారెడ్డి, జెట్టి లింగయ్యయాదవ్, సజ్జల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి కృషి

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు నల్లగొండ జిల్లా ఇంచార్జ్ ఎస్‌కె అన్సారీ,నియోజకవర్గ ఇన్చార్జ్ మహేందర్ అన్నారు. అమ్ ఆద్మీ పార్టీ ఫార్మేషన్ డే సందర్భంగ వీరు మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయిలో ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తి స్థాయిలో ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అదేవిధంగా నియోజకవర్గ స్థాయిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీ ఎలక్షన్లలో పోటీ చేయనున్నట్లు వారన్నారు.

## నూనె బహుకరణ

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** పట్టణానికి చెందిన బండారు రాంబాబు రాజ్యలక్ష్మిలు భగవంతుని దీపారాధనకై నెలకొన్నటువంటి శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి పార్వతీ రామలింగేశ్వర స్వామి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయలకు,ప్రతి దేవాలయంలో15 కేజీల నువ్వుల నూనె డబ్బాలను బహుకరించారు.ఈ సందర్భంగా బండారు రాంబాబు రాజ్యలక్ష్మి దంపతులను ఆలయ ప్రధాన అర్చకులు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు.

# బాల్య వివాహాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బాల్య వివాహాలు, శిశు విక్రయాలు జరగకుండా అంగన్‌వాడి టీచర్లు అప్రమత్తంగాఉండాలని నల్లగొండ జిల్లా శిశు, దివ్యాంగుల సంక్షేమశాఖ కృష్ణవేణి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోగల రైతువేదికలో సీడీపీవో రేఖల మమత ఆధ్వర్యంలో జరిగిన సూపర్‌వైజర్లు, టీచర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ శిశు విక్రయాలు చట్టవిరుద్ధమని, చట్టపరమైన దత్తత చేసుకోవాలన్నారు. బాలికలపై వేదింపులు జరగకుండా చూడాలన్నారు. బాలికలపై వేదింపులు జరగకుండా చూడాలన్నారు. అదేవిధంగా టీచర్‌సెంటర్స్ పరిధిలోని ప్రజలకు చట్టపర దత్తత గురించి అవగాహన కల్పించాల్సిందిగా టీచర్లకు వివరించారు. అంగన్‌వాడి కేంద్రాల్లో నిర్వహించాల్సిన నెలవారి కార్యక్రమాలు సెంటర్ పరిశుభ్రంగా ఉంచుకోవడం, సమయపాలన, పిల్లలకు ప్రీస్కూల్‌లో నాణ్యమైన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు




ఎస్.రాధిక, నజీమాబేగం, మొహ్మద్, వాణి, లీలాకుమారి, నిహారిక, హేమాదేవి, నాగమణి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ రమణి, అశ్రిత, ఎన్‌జీవో శోభ, కవిత, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలి

**- చట్టం ప్రతులు దగ్ధం**
**- వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, నిరసన**



**ప్రజాపక్షం/పాల్వంచ :** కార్పోరేట్ కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకొని రద్దు చేయాలని సిపిఐ అనుబంధ రైతుసంఘం జాతీయ నాయకులు ముత్యాల విశ్వనాథం డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో వామపక్ష కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుదవారం ధర్నా నిర్వహించి చట్టం ప్రతులను దగ్ధం చేశారు. ఈ సంధర్భంగా ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికులు ఉద్యోగ భద్రతను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో రైతు సంఘాల నేతృత్వంలో సుమారు రెండేండ్లకు పైగా డిల్లీలో రైతులు శాంతియుత పోరాటం చేశారని దీనితో తలొగ్గిన కేంద్రం ఉపసంహరించుకొంటామని హామీ ఇచ్చి దొంగచాటుగా అమలుకు పూనుకోవటం సిగ్గుచేటన్నారు. రైతాంగ నమ్మకాన్ని వమ్ముచేసి, నమ్మక ద్రోహం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చరిత్ర క్షమించదని మండిపడ్డారు. అనంతరం సిపిఎం అనుబంధ సిఐటియు రాష్ట్ర నాయకులు దొడ్డా రవికుమార్, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్, న్యూడెమోక్రసీ అనుబంధ ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం బడా పారిశ్రామిక వర్గాలకు, కార్పోరేట్ వర్గాలను అనుకులంగా చట్టాలను రూపొందించి, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నదని మండిపడ్డారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజలను మోసం చేస్తూ అంబాని, ఆదాని, లలిత్‌మోడీ, విజయ్‌మాల్యా, టాటాబిర్లా లాంటి వారికి అనుకూలమైన చట్టాలను అమలు చేస్తున్నారంటూ, కరోనా సమయంలో తెచ్చిన రైతు, కార్మిక చట్టాలను వ్యతిరేకిస్తూ దాదాపు రెండు సంవత్సరాలకు పైగా రైతులు ఢిల్లోలో వీధుల్లో శాంతియుతంగా సమ్మెక చేశారన్నారు. సమ్మెలో పాల్గొన్న 750 మంది రైతులు అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మతాల మద్య చిచ్చుపెట్టి విభజించు పాలించు అన్న రీతీలో ప్రధాన మంరత మంత్రి మోడీ పాలను సాగిస్తున్నారని దేశంలో కమ్యూనిస్టులను అంతం చేయటానికి కేంద్రం కుట్రలు పన్నుతోందని దీనితో మావోస్టులను అంతం చేసేందుకు కేంద్ర సాయుధ బలగాలను రంగంలోకి దించి ఎన్‌కౌంటర్ పేరుతో హత్యాకాండను కొనసాగిస్తుందని, చర్చలకు సిద్దమని మావోయిస్టుల ప్రతిపాదనను సైతం అంగీకరించకుండా ఏకపక్షంగా కాల్పుల మోతమోగిస్తుందని ఆరోపించారు. అత్యంత విలువైన అటవీ సంపదను బడాపారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టేందుకు కాల్పులకు తెగబడుతుతూ హత్యాకాండను సాగిస్తుందన్నారు. రైతు, కార్మిక వర్గాలకు వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దుచేయాలని లేని యెడల ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు, కార్మిక, ప్రజా సంఘాల నాయకులు వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, పి. తులసీరామ్, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకటరావు, నిమ్మల రాంబాబు, కోరె క్రిష్ణ, వీసంశెట్టి పద్మజ, సత్యవేణి, బి. మాధవి, ఎస్‌స్. నిరంజన్, కొంగర అప్పారావు, వైఎస్ గిరి, విజయ్, రంజిత్, వీరన్న, పగిడిపల్లి సంజీవరావు, బిక్కూలాల్, వెంకటేశ్వర్లు, రవి, సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

# నేటి నుంచి నామినేషన్లు



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి తొలి విడత నామినేషన్లను నేటి నుంచి స్వీకరించనున్నారు. రఘునాథపాలెం మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీలు ఉండగా మొదటి విడతలోనే డిసెంబర్ 11న ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించి గురువారం నుంచి 29 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల స్వీకరణకు మొత్తం మండలంలో 13 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాపటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పాపటపల్లి విఆర్‌బంజర జికె బంజర గ్రామాలకు సంబంధించి, చిమ్మపుడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో చిమ్మపుడి కోటపాడు గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లను స్వీకరించనున్నారు. మంచుకొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంచుకొండ బూడిదంపాడు పువ్వాడనగర్, రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రఘునాథపాలెం చింతగుర్తి గణేశ్వరం, వి. వెంకటాయపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వి. వెంకటాయపాలెం వేపకుంట్ల చెరువుకొమ్ముతండా గ్రామాలకు సంబంధించి నామినేషన్లను స్వీకరించనున్నారు. మల్లేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్లేపల్లి జింకలతండా పరికలబోడు, హర్యాతండా పంచాయతీ కార్యాలయంలో బావోజీతండా రాములుతండా హర్యాతండా గ్రామాలకు సంబంధించి నామినేషన్లు స్వీకరించనున్నారు. రాంక్యాతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాంక్యాతండా పుఠానితండా సూర్యాతండా, ఈర్లపుడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈర్లపుడి కొర్లబోడు తండా బద్యాతండా, దొనబండ పంచాయతీ కార్యాలయంలో దొనబండ లచ్చిరాంతండా, కెవి బంజర గ్రామ పంచాయతీ కార్యాలయంలో కెవి బంజర మూలగూడెం మంగ్యాతండా, పంగిడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంగిడి రజబ్‌అలీ నగర్ ఎన్‌వి బంజర గ్రామాలకు సంబంధించి సర్పంచ్ వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్లకు సంబంధించి ఆయా కార్యాలయాల్లో అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు.

# మోగిన పంచాయతీ నగారా....

**పల్లెల్లో ఎన్నికల జోరు**
**నాయకులను ప్రసన్నం చేసుకుంటున్న అభ్యర్థులు**

**ప్రజాపక్షం/గుండాల;** స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం కుదరడంతో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా పల్లెల్లో ఎన్నికల జోరు కనిపిస్తుంది. మూడు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తుండడంతో మూడవ దశలో గుండాల మండలంలో ఎన్నికలు జరగనున్న తరుణంలో వార్డు సభ్యులు, సర్పంచ్‌లకు పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటికే ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగడంతో ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వార్డు సభ్యులు, సర్పంచ్ అభ్యర్థులు తమకు మద్దతు కావాలని అధికార, ప్రతిపక్ష నాయకుల చుట్టూ ప్రదక్షణలు చేయడం మొదలు పెట్టారు. గత సంవత్సర కాలంగా గ్రామాలలో ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డు సభ్యులు స్థానాలకు ఎన్నికలు జరుగుతుండడంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎక్కువ మొత్తంలో పంచాయతీలను గెలుచుకోవాలని అస్త్రశస్త్రాలను ఉపయోగిస్తున్నాయి. ఇప్పటికే రాజకీయ నాయకులు పార్టీల నేతలతో సమావేశాలు నిర్వహించి ప్రజల మద్దతును కూడగడుతున్నారు. ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొదలు కావడంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది. అభ్యర్థులు తమ వర్గాల వారిగా ఇప్పటికే కసరత్తులను మొదలుపెట్టి ఓట్లు వేయించుకునే పనిలో పడ్డారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రంతో పాటు అభ్యర్థి ఫోటో, క్యాస్ట్, నో డ్యూస్, బర్త్ సర్టిఫికేట్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ జత చేయాలని, అఫిడవిట్‌లో అభ్యర్థి ఇద్దరు సాక్షలుసంతకం ఉండాలని, డిపాజిల్ అమౌంట్ ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రూ. 1000, జనరల్‌కు రూ. 2000 చెల్లించి నామినేషన్ సమర్పించాలని తెలిపారు.

# టిఎస్ యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక




**ప్రజాపక్షం/ఘట్టుప్పల్/చండూరు** :టిఎస్ యుటిఎఫ్ సంఘం భాధ్యతలు హక్కులు రెండు నేత్రాలు గా పనిచేస్తున్నదని జిల్లా కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ గేర నర్సింహా అన్నారు. టిఎస్ యుటిఎఫ్ మండల మహాసభబుధవారం సరస్వతి విద్యా మందిర్ ఘట్టుప్పల్ లోని టి ఎస్ యుటిఎఫ్‌మండల శాఖ అధ్యక్షులు దాచేపల్లి రామకృష్ణఅధ్యక్షతన జరిగింది.ఈ సభకు ఆయన ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాట్లాడుతూ ఉపాధ్యాయులు పోరాట తత్వంను పెంచుకొని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కు తమ వంతు కృషి చేయాలని అన్నారు. కుటుంబ సంక్షేమనిధి కార్యక్రమం భారత దేశం చరిత్ర లో ఒక మహత్తర కార్యక్రమం అని పేర్కొన్నారు.మండల విద్యాధికారి జె.అమృత దేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ఎన్రోల్మెంట్ అభివృద్ధి కి తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం కొరకు కృషి చేయాలని , ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. మహాసభలో జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు,కన్వీనర్ బి. పురుషోత్తం రాజు,కోశాధికారి ఎం.లింగయ్య లు పాల్గొన్నారు.అనంతరం నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మండల శాఖ అధ్యక్షులుగా దాచేపల్లి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గా బూరుగు వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులుగా కె. శ్రీనివాసచార్యులు,మహిళా ఉపాధ్యక్షురాలుగా జి.లక్ష్మి,కోశాధికారి గా మానుపాటి లింగయ్య, కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ బి.పురుషోత్తంరాజు మండల కార్యదర్శి గా కె.లింగస్వామి,అకాడమిక్ కన్వీనర్‌గా సి హెచ్.రాము, సాంస్కృతిక కన్వీనర్‌గా జె.పార్వతమ్మ ఎన్నుకున్నారు.

# కార్మికులు వేలాదిగా తరలి రావాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఈనెల 28న సూర్యాపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగు గీతన్నల రణభేరి బహిరంగ సభకు కల్లుగీత కార్మికులు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్గూరి గోవింద్, మడ్డి అంజిబాబు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా నవంబర్ 28న కొత్తబస్టాండ్ వద్ద గల భాగ్యలక్ష్మి రైస్‌మిల్లు నుండి మహాప్రదర్శన నిర్వహించి అనంతరం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు ఉయ్యాల నగేష్, బత్తుల జనార్ధన్, గునగంటి కృష్ణ, జెర్రిపోతుల కృష్ణ, నోముల వెంకన్న, పులుసు సత్యం పాల్గొన్నారు.

# తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌ను ఏసిపి తనిఖీ



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** వార్షిక తనిఖీలో భాగంగా ఎసిపి శ్రీనివాస్ నాయుడు తుర్కపల్లి పోలీస్ స్టేషన్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసు ఫైల్స్, రికార్డులను, పోలీస్ వాహనాలని పరిశీలించి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందికి విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచిస్తూ, రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై తక్యుద్దీన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.